# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

సోమవారం 30 06 2025

సంపుటి 1 సంచిక 61

UDYAM / TS-09-0148996




## గోల్కొండ కోటలో బోనాల జాతర

### భక్తులతో కిటకిటలాడిన గోల్కొండ కోట పరిసరాలు

**దశ, హైద్రాబాద్:** తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల సందడి మొదలైంది. చారిత్రాత్మక గోల్కొండ కోట లో బోనాల సమర్పణ ప్రారంభమయ్యాయి. ఆదివారం తెల్లవారుజామునుంచే భక్తులు గోల్కొండకు చేరుకుని ముక్కులు చెల్లించుకుంటున్నారు. గోల్కొండ కోట పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. గోల్కొండ బోనాల జాతర ఘనంగా కొనసాగుతోంది. రెండో పూజ ఆదివారం కావడంతో గోల్కొండ కోటకు భక్తుల తాకిడి పెరిగింది. దీంతో గోల్కొండ పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పోతురాజుల విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో గోల్కొండలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఈ నెల 26వ తేదీ గురువారం నుంచి ఆషాడ మాస బోనాల ఉత్సవాలు మొదలయ్యాయి. గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి తొలిబోనం సమర్పించడంతో బోనాల జాతర మొదలైంది. ప్రతి గురు, ఆదివారాల్లో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించనున్నారు. అమ్మవార్లకు 9 పూజలతో గోల్కొండ బోనాలు జరుగుతాయి. గోల్కొండ కోటలో నెలరోజుల పాటు బోనాల ఉత్సవాలు జరగనున్నాయి. గోల్కొండ కోటాలో మొదలైన బోనాలు జులై 24న తిరిగి గోల్కొండ కోటలో వేడుకలు ముగియనున్నాయి. లష్కర్ బోనాల జాతరకు సంబంధించి సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళీ బోనాల జాతరలో తొలి ఘట్టమైన అమ్మవారి ఘటం ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి, ఆలయ ఫ్యామిలీ ట్రస్టు చైర్మన్ సురిటి రామేశ్వర్, కామేశ్వర్లు తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారి ఆభరణాలను అప్పగించడం ద్వారా ఘటం ఎదుర్కోలు ప్రారంభమవుతుందన్నారు. వచ్చే నెల 13వ తేదీన బోనాలు జరుగుతాయని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, పూజలు చేస్తారని వారు తెలిపారు. 14న ఉదయం 8.30 గంటలకు రంగం కార్యక్రమం జరుగుతుందని వివరించారు.





## నేడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుల నామినేషన్ సేకరణ!

స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియపై ఫోకస్ చేసింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఖరారు చేసింది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి కోసం నోటిఫికేష న్ విడుదల చేశారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై ఒకటో తేదీన ఎన్నిక నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. 30వ తేదీన నామినేషన్ స్వీకరణ, అదే రోజు సాయంత్రంలోపు ఉపసంహరణ, 1వ తేదీన రాష్ట్ర అధ్యక్షుల ఎన్నిక జరుగుతుందని తెలిపారు. కర్ణాటక ఎంపీ పీసీ మోహన్ నేతృత్వంలో ఎన్నిక జరుగుతుందని చెప్పారు. స్టేట్ కౌన్సిల్ మెంబెర్స్ ఓటర్లుగా ఉంటారని అన్నారు. జిల్లా అధ్యక్షులు, 8 మంది శాసనసభ్యులు, ఐదుగురు ఎంపీలు, ఒక శాసన మండలి సభ్యులు ఎలక్షన్ జాబితాలో ఉంటారని తెలిపారు. ఇప్పటి వరకూ 25 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని అన్నారు.

**దశ, హైదరాబాద్**

6 నెలల్లో 122 అవినీతి అధికారులను అరెస్టు చేసిన ఏసీబీ


2024లో మొత్తం 129 ట్రాప్ కేసులు నమోదు

ప్రతి 3 రోజులకు 2 కేసుల చొప్పన నమోదు

## అవినీతి అధికారులపై ఉక్కుపాదం

**దశ, హైదరాబాద్:** తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు అక్రమార్కులపై దృష్టి సారించారు. ఏసీబీ అధికారులు ఎన్నడూ లేని విధంగా ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో అక్రమార్కులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తున్నారు. గత 6నెలల్లోనే 122కేసులు నమోదు చేసి, వందలా మందిని కటకటాలపాలు చేశారు ఏసీబీ అధికారులు. లంచగొండి అధికారులపై మరింత దూకుడుగా వ్యవహరిస్తూ వరుస కేసులు, విచారణలతో ముచ్చెమటలు పట్టిస్తున్నారు.తెలంగాణలో ఏసీబీ అధికారులు గత ఏడాది 2024లో మొత్తం 129 ట్రాప్ కేసులు నమోదు చేస్తే, ఈ ఏడాది 6 నెలలు పూర్తికాక ముందే ఈ సంఖ్య 122 కు చేరుకోవడం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. రాష్ట్రంలో సగటున ప్రతి 3 రోజులకు 2 కేసుల చొప్పున నమోదవుతున్నాయి. ఏసీబీ

..మిగతా 2వ పేజీలో →





## అదుపు తప్పి ప్రైవేటు బస్సు బోల్తా..

ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ సమీపంలో అదుపు తప్పి ఓ ప్రైవేటు బస్సు బోల్తా పడిన ఘటనలో 25 మంది ప్రయాణికులు గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని అమరావతికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గాయపడినవారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను 108 అంబులెన్సుల్లో ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**దశ, ఆదిలాబాద్**




## ప్రజా పోరాటాలతోనే పార్టీ విస్తరణ

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** మతోన్మాద కార్పొరేట్ రాజకీయ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక మంచి కంటి భవన్లో ఆదివారం కొత్తగూడెం పట్టణ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు పార్టీ నిర్మాణం పని పద్ధతులు అంశంపై క్లాసు బోధిస్తూ ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారా పార్టీ విస్తరణ పెరుగుదల ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్ నాయకులు ఆలేటి శ్రీను అన్నవరపు ఇందిరా పప్పుల ప్రమోద్ యన్ ఎస్ రాజు వాణి గడల నరసింహారావు పద్మ రజిత మహేశ్వరి బాలకృష్ణ రాములు రఘు నాగదుర్గ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించిన అమిత్ షా

**దశ, నిజామాబాద్,:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు కార్యాలయాన్నికేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం లాంచనంగా ప్రారంభించారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ చేరుకున్న ఆయన అక్కడ నుంచి హెలికాప్టర్ లో ఇందూరుకి చేరుకున్నారు. అనంతరం పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. పసుపు బోర్డు కార్యాలయంలో ఏర్పా టు చేసిన పసుపు ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు సభలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, పసుపు బోర్డు కార్యదర్శి భవానీ శ్రీ,ఎంపీ ధర్మపురి అర్విండ్, లక్ష్మణ్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తాలు పాల్గొన్నారు.




## పూరీ రథయాత్రలో అపశ్రుతి

**దశ, హైదరాబాద్:** ఒడిశాలో పూరీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. ఆదివారం తెల్లవారుజాము నుండి జరిగిన వార్షిక రథోత్సవంలో గుండిచా ఆలయం వద్ద భక్తుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. అక్కడ జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు మృతి చెందారు. మరికొందరు భక్తులకు గాయాలయ్యాయి. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. ప్రభాతి దాస్, బసంతి సాహూ అనే ఇద్దరు మహళలు ఉండగా.. ప్రేమ్ కాంత్ మొహంతి అనే 70 ఏండ్ల వృద్ధుడు ఉన్నారు. వీరంతా ఒడిశాలోని ఖుర్దా జిల్లాకు చెందిన వారుగా తెలిసింది. ఆదివారం తెల్లవారు జామున 4.30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. జగన్నాథుడు, అతని తోబుట్టువులు బలభద్రుడు, సుభద్రా దేవితో కూడిన రథాలు ప్రధాన ఆలయానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుండీచా ఆలయానికి చేరుకున్నాయి. రథాలను లాగేందుకు, జగన్నాథుడిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ముందు వరుసలోకి చేరుకున్నారు. రథం చుట్టూ ఉండే భద్రతా గదులు తక్కువగా ఉండటంతో భక్తులు పెద్ద సంఖ్య లో ఒకేచోటుకి చేరుకోవ టంతో తొక్కిసలాట జరిగినట్లు తెలుస్తోంది.



## ప్రేమ జంట ఆత్మహత్య

**దశ, బీబీనగర్:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఓ రిసార్టులో ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడ్డారు. బీబీనగర్ మండలం కొండమడుగు శివారులోని రిసార్టులో యువతి, యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. బీబీనగర్ ఎస్ఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా రామంతాపూర్ కేసీఆర్ నగర్‌కు చెందిన బంధబాల సుధాకర్ (39), రామంతాపూర్‌లోని గాంధీ నగర్‌కు చెందిన పాసాల సుష్మిత (35) సమీప బంధువులు.

ఇద్దరూ వేర్వేరుగా వివాహం చేసుకున్నారు. కాగా ఇద్దరి మధ్య అక్రమ సంబంధం కొనసాగుతుందని ఇరు కుటుంబాల్లో తగాదాలు జరుగుతున్నాయి.

**దశ, హైద్రాబాద్**

### జడ్పీహెచ్ఎస్ హయత్ నగర్ 2002-/03 బ్యాచ్

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దశ, హయత్ నగర్: హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002 2003 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు హరిన వనస్థలిలోని అనన్య రిసార్ట్స్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరు తాజా పరిస్థితులను, వివరాలను సభా వేదికగా పంచుకున్నారు. తమ చిన్ననాటి చిలిపి చేష్టలను, మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 22 సంవత్సరాల తర్వాత అందరం ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బల పడుతాయన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎప్పటికీ మరువకుమని పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గురువులు జనార్దన్ రెడ్డి, పాపిరెడ్డి, యాదయ్య, వెంకటప్ప రెడ్డి, సంజీవరెడ్డి, సత్తిరెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటేష్, కరిమల, సునీత, భాగ్యవతిలు మాట్లాడుతూ మీ ఆనందానికి అంతులేదని కొని ఆడారు. చదువుకున్న రోజులను గుర్తు చేసి అందరిని అలరింపజేశారు. పిల్లల పెంపకంలో జాగ్రత్త వహించి వారి నడవడికలను గమనించాలని సూచించారు. అనంతరం గురువులను పూలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు వందకు పై చిలుకు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..

02
సోమవారం
30-6-2025
WWW.
DASHANEWS
.COM



## చరిత్రలో ఈ రోజు

అంతర్జాతీయ గ్రహశకల దినోత్సవం (ఆస్టరాయిడ్ దినోత్సవం)
1833: సంస్కృతాంధ్ర కవి, పండితులు మండపాక పార్వతీశ్వర శాస్త్రి జననం (మ. 1897).
1917: భారత రాజకీయ, సామాజిక నాయకుడు దాదాభాయి నౌరోజీ మరణం (జ. 1825).
1928: తెలుగు సినిమా నటుడు జె.వి. సోమయాజులు జననం (మ. 2004).
1934: భారతీయ శాస్త్రవేత్త, భారతరత్న బహుమతి గ్రహీత సి.ఆర్.రావు జననం. (చిత్రంలో)
1961: అమెరికన్ పరిశోధకుడు లీ డి ఫారెస్ట్ మరణం (జ. 1873).
1982: తెలుగు సినిమా కథానాయకుడు, హాస్య నటుడు అల్లరి నరేష్ జననం.
1984: తెలుగులో భావకవిత్వానికి ఆద్యుడు రాయప్రోలు సుబ్బారావు మరణం (జ. 1892).
1988: తెలుగువారికి సుపరిచితమైన హాస్యనటుడు సుత్తి వీరభద్ర రావు మరణం (జ. 1947).

# పాన్ గమ్మత్తు



### పాన్ షాపులలో డ్రగ్స్ తో కూడిన పాన్ లు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు…?
### డ్రగ్స్ దందాలపై అధికారులు చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు

**దశ ,హుజురాబాద్**

నగరంలోని అంబెడ్కర్ చౌరస్తా సమీపంలోని కొన్ని పాన్ షాపులు డ్రగ్స్ కలిపిన పాన్‌ను విక్రయిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పాన్ కోసం యువతతో పాటు పెద్దలు సైతం తెల్లవారుజామున 5:30 గంటల నుంచే షాపుల ముందు బారులు తీరుతున్నారని, షాపులు తెరిచే వరకు వేచి చూస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. రాత్రి 12 గంటల వరకు కూడా ఈ షాపుల వద్ద రద్దీ కొనసాగుతోందని, షాపులు మూసి ఉన్నా వేరే చోటుకి వెళ్లకుండా అక్కడే వేచి ఉండటం గమనార్హం.

ఈ వ్యవహారంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది పాన్‌లో డ్రగ్స్ కలుపుతున్నారని ఆరోపిస్తున్నారు. గతంలో హుజురాబాద్ సీఐ మాధవి ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకోవడం వల్ల కొంతకాలం డ్రగ్స్ కలిపిన పాన్ విక్రయాలు తగ్గుముఖం పట్టాయని స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు. ఆ తర్వాత వచ్చిన సీఐ బొల్లం రమేష్ కూడా ఈ షాపుల దాడులు నిర్వహించి కొంతమంది పాన్ తినడం తగ్గించారని తెలిపారు. అయితే, ఇప్పుడు మళ్లీ పరిస్థితి విచ్చలవిడిగా మారిందని, చిన్న, పెద్ద తేడా లేకుండా, వయసుతో సంబంధం లేకుండా చాలామంది ఈ పాన్‌కు బానిసలవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎక్సైజ్ అధికారులు తక్షణమే దృష్టి సారించి తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పాన్‌లో డ్రగ్స్ కలిపి విక్రయిస్తున్న షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వాటిని మూసివేయాలని కోరుతున్నారు. ఈ "మహిమ" ఏమిటో తెలుసుకుని, సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అంతేకాకుండా, సాయంత్రం వేళల్లో ఈ పాన్ షాపుల ముందు వాహనాలను అడ్డగోలుగా నిలిపివేయడం వల్ల రోడ్డుపై తిరగడానికి మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై కూడా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక మహిళలు కోరుతున్నారు. ట్రాఫిక్ సమస్యలను నివారించి, పాదచారులకు, ముఖ్యంగా మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజావాణి




**దశ, భద్రాద్రి కొత్తగూడెం**: జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి వ్యూహాత్మక విధానాలు కీలకం : ఎమ్మెల్యే సబిత



**దశ,బడంగ్పేట్:** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31 వడివిజన్ గ్రీన్ రిచ్ కాలనీలో ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు తక్షణమే పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్లకు ఆమె సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక కాలనీ ప్రగతిశీలంగా ఎదగాలంటే తగిన ప్రణాళిక అవసరం. అదే తరహాలో రాష్ట్ర అభివృద్ధికీ వ్యూహాత్మక విధానాలు కీలకమన్నారు . ప్రస్తుత ప్రభుత్వానికి ప్లానింగ్ అనేది లేదని, ఇష్టం వచ్చినట్లు పరిపాలన సాగుతోంది అని విమర్శించారు. అనంతరం స్థానికులతో అల్పాహారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుర్ణకంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడులు సహించరానిది

### టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్




**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** మీడియాపై దాడులు చేసే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టవద్దని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ అన్నారు. మహా న్యూస్ టీవీ ఛానల్ ఆఫీస్ పై బి ఆర్ ఎస్ గుండాలు దాడి చేసే విధ్వంశాలు సృష్టించడాన్ని నివసిస్తూ ఆదివారం కొత్తగూడెంలో విలేకరులు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం బస్టాండ్ సెంటర్లోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ మీడియాపై దాడులు చేయడాన్ని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలన్నారు. మీడియాపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎర్రా ఈశ్వర్ లక్ష్మణ్ రాజేందర్ బాదావత్ దశరథ్, రాజేష్, ఖలీమ్, భాస్కర్, శివ కృష్ణ కృష్ణంరాజు, అనిల్ నరసింహారావు, శేఖర్, రవికుమార్, బాబు, నజీర్, మజీద్, రాందాస్, శ్రీను, పిట్టల రమేష్, గండికోట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ATTENTION! ప్లీజ్




* కనిపించని పచ్చదనం
* శిథిలావస్థలో ఆట వస్తువులు
* ఆవరణలో పాముల పుట్టలు
* ప్రమాదకరంగా విద్యుత్ వ్యవస్థ
* సక్రమంగా లేని వాకింగ్ ట్రాక్
* మరమ్మత్తులు చేయడంలో నిర్లక్ష్యం



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని కూలి లైన్ ప్రాంతంలో గతంలో ఏర్పాటు చేసిన రాజీవ్ పార్క్ కళతప్పింది. కూలి లైన్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన రాజీవ్ పార్క్ శిథిలావస్థలో దర్శనమిస్తుంది. 30 లక్షలతో 2005 సంవత్సరంలో ఆగస్టు 13వ తేదీన పార్కు నిర్మాణం కొరకు అప్పటి సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. నిర్మాణం పూర్తి చేసుకున్న తర్వాత 2007 సంవత్సరంలో మే 29 వ తేదీన అప్పటి ఎంపీ రేణుక చౌదరి ప్రారంభించారు. ప్రారంభించబడిన పార్కు కొన్ని నెలల వరకు మాత్రమే పచ్చదనంతో కళకళలాడిందని తర్వాత పార్కు పూర్తిగా కలతప్పిందని పలువురు ఆరోపిస్తున్నారు. సాయంత్రం సమయంలో సేద తీరేందుకు పార్కుకు వస్తే సమస్యలు దర్శనమిస్తున్నాయి తప్ప ఆహ్లాదకర వాతావరణం మాత్రం కనిపించడం లేదని సందర్శకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పార్కులో పాముల పుట్టలు...

కూలి లైన్ ప్రాంతంలో ఉన్న రాజీవ్ పార్క్ ఆవరణలో పాముల పుట్టలు ఉండడం వల్ల భయాందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొందని సందర్శకులు పేర్కొంటున్నారు. వాకింగ్ చేస్తున్న సమయంలో పాములు తిరుగుతుంటే వాటిని చూస్తే వణుకు వస్తుందని ప్రజలు కలవర పడుతున్నారు. అదేవిధంగా రాత్రి సమయంలో పార్క్ విద్యుత్ కాంతులతో కళకళలాడే విధంగా ఏర్పాటు చేసిన లైట్లలో కొన్ని లైట్లు వెలగడం లేదని సందర్శకులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా లైట్లకు సరఫరా అయ్యే కరెంటు వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని పొరపాటున కరెంటు వైర్లు కాళ్లకు తగిలితే ప్రాణాలు పోవడం గ్యారెంటీ అని ప్రజలు కలవర పడుతున్నారు.

### శిథిలావస్థలో ఆట వస్తువులు....

పార్క్ ప్రాంతంలో చిన్న పిల్లలు ఆడుకునే ఆట వస్తువుల పరికరాలకు తుప్పు పట్టి శిథిలావస్థలో కనబడుతున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటుచేసిన ఆట వస్తువుల పరికరాలు ప్రస్తుతం పనికిరాకుండా ఉన్నాయని సందర్శకులు పేర్కొంటున్నారు. రాజీవ్ పార్కులో ఫౌంటెన్ నిరుపయోగంగా మిగిలిపోయింది. నీటితో విరాజిల్లాల్సిన ఫౌంటెన్ కలతప్పింది. కార్పొరేషన్ అధికారులు స్పందించి ఫౌంటెన్ రింగులో నీటి సరఫరాతో పాటు విద్యుత్ కాంతులతో కళకళలాడే విధంగా చర్యలు తీసుకోవాలని సందర్శకులు డిమాండ్ చేస్తున్నారు.



# అవినీతి అధికారులపై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి

అధికారులు కేసులు నమోదు చేస్తున్న లంచావతారులు ఏమాత్రం జంకడం లేదు. గత కొన్ని రోజులుగా అక్రమార్కులు వరుసబెట్టి ఏసీబీకి పట్టుబడుతున్నారు. తెలంగాణ ఏసీబీ ఈ స్థాయిలో విరుచుకుపడటం ఈ మధ్యకాలంలో ఇదే మొదటిసారి.. అందుకే కేసుల సంఖ్య గణనీయంగా నమోదవుతోంది. ఏసీబీ అధికారుల సత్వర స్పందనతో బాధితుల్లో సైతం నమ్మకం కుదురుతోంది. దీంతో బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు కూడా పెరుగుతున్నాయి.అయితే ఏసీబీ అధికారుల అధికారిక టోల్‌ఫ్రీ నంబర్ 1064తోపాటు 94404 46106 వాట్సప్ నంబరు, ఫేస్‌బుక్, ఎక్స్ లాంటి సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్స్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే సౌలభ్యం ఉంది. ప్రజల్లో టెక్నాలజీ వినియోగం పెరగడం కూడా ఫిర్యాదులు ఎక్కువ సంఖ్యలో రావడానికి కారణంగా మారింది. సమాచారం రాగానే అధికారులు తొలుత అసలైనద కదా బాధితున్ని నిజంగానే లంచం డిమాండ్ చేశారా..! లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అని నిర్ధారించుకుంటారు. ఎందుకంటే తమకు పడని అధికారులపైనా బాధితుల ముసుగులో ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. మరోవైపు చాలా సందర్భాల్లో బాధితులే ఫోన్, వీడియో రికార్డింగులు వంటివి సమర్పిస్తున్నారు. కొంతమంది లంచావతారులైతే యూపీఐ ద్వారానే ఆమ్యామ్యాలు స్వీకరిస్తూ అడ్డంగా దొరికిపోతున్నారు. బాధితులు సమర్పించిన ఇలాంటి ఆధారాలను మరోమారు పునఃపరిశీలించిన తర్వాతే అధికారులు రంగంలోకి దిగుతున్నారు. గతంలో ఒక ఫిర్యాదును నిర్ధారించుకొని లంచం అడిగిన ఉద్యోగిని పట్టుకోవడానికి సగటున వారం నుంచి పది రోజులు పట్టేది. ఇప్పుడది మూడు నాలుగు రోజులకు తగ్గింది.ఏసీబీకి వచ్చే ఫిర్యాదుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో అందుకు తగ్గట్టుగానే స్పందించేందుకు ఏసీబీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉండటంతో మరింత మంది సిబ్బందిని సమకూర్చుకునేందుకు ఏసీబీ అధికారులు ప్రయత్నిస్తున్నారు.

### ప్రతి పనికి ఓ రేటు

అధికారులు పట్టుబడుతున్నా.. అవినీతి అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. ప్రతి పనికి ఓ రేటు కట్టి మరి లంచం మా హక్కు అన్నట్లు మితిమీరి వ్యవహరిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో తహసిల్దార్ అయితే వెయ్యి తక్కువ అయ్యాయని రైతును పీడించుకు తిన్నాడు. తహసీల్దార్ రాజారావు వసూళ్ల దందా, అంతా ఇంతా కాదు. తహసిల్దార్ కార్యాలయం కేంద్రంగా లంచం డిమాండ్, తన ఛాంబర్ లో రైతు నుండి ఐదు వేలు లంచం తీసుకుంటున్న వీడియో వైరల్ అవుతోంది. తహసీల్దార్ వసూళ్లు దందా పై కలెక్టర్ సీరియస్ అయ్యారు. వెంటనే బదిలీ చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం .






## " అంతే…అలా జరిగిపోయింది."

వినాయక ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై కంచర్ల సత్యనారాయణరెడ్డి, సముద్రాల మహేష్‌గౌడ్ నిర్మిస్తున్న చిత్రం "అంతే... అలా జరిగిపోయింది" ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అతి త్వరలో సెన్సార్ పూర్తిచేసుకుని రిలీజ్ కు సిద్ధం చేస్తామని నిర్మాతలు తెలిపారు. లవ్ కామెడీ మరియు పంచ్ డైలాగ్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రానికి విజయశంకర్, సావిత్రి హీరో హీరోయిన్లుగా నటించారు. కే ఎస్ ఆర్ , నవీన్ , రత్నకుమారీ లు నటించారు. ఈ చిత్రానికి మ్యూజిక్ : బొప్పం జయ సూర్య, కెమెరా: మురళి, ఎడిటర్: ఎమ్మెన్నార్ , రచన, డైరెక్షన్: అమృత పూరి శ్రీరాము

## నూతన సీసీ రోడ్ ప్రారంభించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**దశ, హయత్ నగర్ :** హయత్ నగర్ డివిజన్ లోని పద్మావతి కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ ఆదివారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధి చైయడం తన యొక్క బాధ్యతని, రానున్న రోజుల్లో హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అమర్నాథ్ గౌడ్, యాదిరెడ్డి, రామకృష్ణ, మురళీధర్ రావు, కృష్ణ, చంద్రశేఖర్, జగన్మోహన్ రెడ్డి , కాలనీ వాసులు పాల్గొన్నారు.